మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి

బుధవారం 27 మార్చి 2024 పేజీలు 8

# ఫోన్ ట్యాపింగ్‌తో..
# ప్రశ్నించే గొంతును నొక్కిండ్రు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఫోన్ ట్యాపింగ్ పై రాష్ట్ర డిజిపికి పిర్యాదు చేసిన ఎమ్మెల్యే
- ఫోన్ ట్యాపింగ్‌లో రాష్ట్రమంతా బాధితులే
- నేను ఫోన్ ట్యాపింగ్ బాధితునే
- గత 5 సంవత్సరాలుగా నా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు
- ప్రతి జిల్లా కు ఒక కాంప్లెంట్ సెల్ ఏర్పాటు చేయాలి
- రాజకీయ వేత్తలను, వ్యాపార వేత్తలను ఫోన్ ట్యాపింగ్‌తో బెదిరింపులకు గురి చేశారు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ వ్యక్తి యొక్క ప్రైవేటు జీవితంలోకి తొంగి చూసి, వారి స్వార్థానికి ఉపయోగించుకోవడం దుర్మార్గమైన చర్యగా, హేయమైన చర్యగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. మంగళవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ పైన పిర్యాదు చేసి, ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు హరించే విధంగా ఆర్టికల్ 14,19,21లను ఉల్లంఘనకు గురిచేస్తూ, నాటి మంత్రి రాజకీయ ప్రత్యర్థుల మీద, వ్యాపారస్తుల మీద , పౌరహక్కుల నేతల మీద, పత్రికా విలేఖరులను మీద ఫోన్ ట్యాపింగ్ అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించి వారి జీవితాలతో చెలగాటం ఆడారని ఆయన ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా తన ఫోన్,

మిగతా 2లో

# గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

- భరతుడి పాలనలో ఈ ప్రాంతానికి రైలు రాబోతుంది
- భరత్ ప్రసాద్‌ను గెలిపిస్తే భవిష్యత్ తరాల తలరాతల్ని మారుస్తాడు
- జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** గెలుపే లక్ష్యంగా పనిచేసి, భరత్ ప్రసాద్ ను గెలిపిస్తే భవిష్యత్ తరాల తలరాతల్ని మారుస్తాడని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వనపర్తి శాసనసభ నియోజకవర్గ పరిధి విస్తృతస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం వనపర్తి లక్ష్మీ కృష్ణగార్డెన్లో డి.నారాయణ వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటీ భరత్ ప్రసాద్, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి పాల్గొని ఈ 45 రోజులపాటు ఎన్నికలలో విజయానికి అవసరమైన విధంగా కార్యకర్తలను సంసిద్ధం చేయడంలో భాగంగా ప్రజలకు బిజెపి చేసిన మేలు గురించి చెప్పారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ మననాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు కృషితో సూర్యపేట నుండి నాగర్ కర్నూల్ మీదుగా కర్నూల్ వరకు రైలు మార్గం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో

## ఏప్రిల్ మొదటి వారంలో
# ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** యాసంగి 2023–24 వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ఎం. వెంకటేశ్వర్లు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సి. ఎస్. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ మొదటి వారంలో అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంట కోతలకు అనుగుణంగా ప్రారంభించాలని అన్నారు.ఎక్కడ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోకుండా చూడాలని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌళిక వసతులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ 2023–24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా – రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో డెలివరీ చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారిని రేవతి, డి ఆర్ డి ఓ నర్సింగరావు, డిపిఓ శంకర్ సింగ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి

- బిజెపి నేతలు తహసీల్దార్‌కు వినతి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం వచ్చి 100 రోజులు పూర్తయిన ఇప్పటివరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని వెంటనే అమలు చేయాలని మంగళవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ కురువ రమేష్, కో కన్వీనర్ భరత్ భూషణ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ మాయమాటలతో ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రైతుబంధు రైతుల ఖాతాలు వేయలేదని వారు ఆరోపించారు.రెండు లక్షల రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. తహసిల్దార్ కృష్ణయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ జి,నాయకులు ఎర్రవెంకటన్న, దాసరి చంద్రుడు, మహేష్ యాదవ్, బాలచంద్రుడు, కావలి ఆంజనేయులు ,శేఖర్, సురేష్ ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును నొక్కిండ్రు

(మొదటి పేజీ తరువాయి)

తన బంధువులు, స్నేహితుల ఫోన్లను, రాజకీయ నాయకుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన మండిపడ్డారు. రాజకీయ నాయకులు పోలీసుల అపవిత్ర మైన కలయికతోనే ప్రజలు యొక్క స్వేచ్ఛ కు విఘాతం కలిగించే విధంగా రీడింగ్ రూం, బెడ్రూంలోకి తొంగి చూసే విధంగా నాటి మంత్రి కి ఫోన్ ట్యాపింగ్ రికార్డు పోలీసులు అందించారని రాష్ట్ర డిజిపికి, సిట్ శ్రీనివాస్ రెడ్డి కమీషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ కి పూర్తి ఆధారాలు అందించానని ఆయన చెప్పారు. డిజిపి, సిట్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న విచారణను పూర్తి స్థాయిలో జరిపించాలని, ఎవరి ఒత్తిడి మేరకు, ఎవరి ఆదేశానుసారం అనధికార ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారో తెలియజేయాలని, ఫోన్ ట్యాపింగ్‌కు చరమగీతం పాడాలని, దోషులు ఎవరైనా ఏ స్థాయిలోని వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)



సర్వే నిర్వహించిందని, భరతుడిపాలనలో ఈ ప్రాంతానికి రైలు రాబోతుందని, అంతే కాకుండా జాతీయ రహదారులను సైతం ఏర్పాటుకు రాములు ఎంతో కృషి చేశారని భరత్ ప్రసాద్‌ను గెలిపిస్తే భవిష్యత్ తరాల తలరాతల్ని మారుస్తాడని అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు మాట్లాడుతూ ప్రజల్లో మోడీపై నమ్మకం పెరగడమే కకుండా భరత్ ప్రసాద్ రాకతో నాగర్ కర్నూలు పార్లమెంట్ యువత ఎంతో ఉత్సాహంతో మోడిని మరొక్క సారి ప్రధానిగా చూడాలని ఆశతో ఉన్నారని ఈ ప్రాంత ప్రజల పక్షాన భరత్ ప్రసాద్ ను గెలిపించి పార్లమెంటుకు పంపియ్యడం ఖాయమని అన్నారు. భరత్ ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి యువతను ప్రోత్సహించిన ఘనత మోడీ దేనని అందులో భాగంగానే నన్ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి బరిలో నిలబెట్టారని మోడీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాగర్ కర్నూలు పార్లమెంట్ యువతీ యువకుల సహకారం, ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక అభ్యర్థిగా యువకుడిగా తనకు అవకాశం కల్పించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధంగా ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నరేంద్ర మోడీ టీమ్‌లో నాగర్‌కర్నూలు పార్లమెంట్ ఉండాలంటే, రెండులక్షల ఓట్ల మెజారిటీ లక్ష్యంగా పనిచేద్దాం అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నా రు. దేశమే కాదు ప్రపంచం కూడా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల అధ్యక్షులు సుధాకర్ రావు, రామచంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మునీందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం, ఓబీసీ అధికార ప్రతినిధి యాదవ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర నాయకులు జ్యోతి ,జిల్లా మహిళా నాయకులు పలు మండలాల నాయకులు, బీజేవైఎం నాయకులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మోర్చా నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 15 రోజులకు ఒకసారి ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలి



**వంగూరు మేజర్ న్యూస్.** ఉపాధి హామీ బిల్లులను 15 రోజులకు ఒకసారి చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు ఉపాధ్యక్షులు బి బాలస్వామి ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని దిండి చింతపల్లి గ్రామంలో మంగళవారం ఈజీఎస్ ద్వారా కుంటకట్ట లెవలింగ్ పనులను చేస్తుండగా వారు పని ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చేసిన పనులకు ఈజీఎస్ అధికారులు ఇంతవరకు కూలీలకు బిల్లులు చెల్లించలేదని ఆవేదన వెలిబుచ్చారు. కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో సంబంధిత అధికారులు కనీస వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. కనీసం త్రాగునీటి వసతిని కూడా కల్పించకపోవడం దారుణమన్నారు. కూలీలకు బిల్లులు చెల్లించడంలో ఈజీఎస్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్ అంజమ్మ సాయిబాబు గంధం మణెమ్మ పోచమ్మ కేశవులు, కురుమయ్య అలివేలు విశ్వనాథం కృష్ణమ్మ భారతమ్మ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

# బయోఫెస్ట్ నిర్వహణలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం "జీవ వైవిధ్య పరిరక్షణ మరియు మానవ జీవితంపై దాని ప్రభావం" అనే అంశంపై మార్చ్ 26 నుండి ఏప్రిల్ 2 వరకు వారం రోజులపాటు జరిగే జాతీయస్థాయి కార్యాశాలలో భాగంగా ఆరోగ్యం మరియు పరిశుభ్రత పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె కృష్ణ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మహబూబ్నగర్ హాజరయ్యారు.కృష్ణ మాట్లాడుతూ ,ప్రతి ఒక్కరూ శారీరకంగా మానసికంగా సామాజికంగా సర్దుబాటు కలిగి ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి మంచి ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటూ సమాజంలో సర్దుకుపోయే గుణం కలిగి ఉన్న వ్యక్తులు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం ఆధ్యాత్మికంగా కూడా దృఢంగా ఉంటారని వీళ్లు తన చదువులో గాని తన వృత్తిలో గానీ న్యాయం చేస్తూ అదే పనిగా తన దేశం అభివృద్ధికి ఏ విధంగానైనా పాటుపడాలనే తపన కలిగి ఉంటారని అదేవిధంగా నెలవారీగా జరిగే రుతుక్రమం ,నీటి వాడకం ,ఆహారం పాతకాలంలో ఏ విధంగా వాడేవారు ప్రస్తుతం ఏ విధంగా అవలంబిస్తున్నారో తెలుపుతూ మిత ఆహారం లేకుంటే స్థూలకాయం ఏ విధంగా ఏర్పడుతుందో అదేవిధంగా రొమ్ము క్యాన్సర్, ఎనీమియా, గుండె సంబంధ వ్యాధులు వంటి అంటూ వ్యాధి కానీ వ్యాధులపై వివరంగా వివరించారు. కళాశాలలో విద్యార్థులకు ఒక గంట గేమ్స్, ధ్యానం ,యోగ వంటివి ప్రాక్టీస్ చేయించాలంటూ సూచించారు. డాక్టర్ పి వనజ ఆరోగ్య అధికారి మాట్లాడుతూ ఋతుచక్ర సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రతపై కోల్పోయిన రక్తాన్ని తిరిగి పెంచుకోవలసిన ఆహార పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రణవి దంత వైద్యురాలు మాట్లాడుతూ, దంతాల శుభ్రపరచుకునేందుకు మృదువైన టూత్ బ్రష్ ఉపయోగించాలి చిగుళ్ళు, దంతాల శుభ్రతకు సున్నితంగా ఉండే మృదువైన ముళ్ళతో కూడిన టూత్ బ్రష్ ను ఎంచుకోవాలి బ్రష్ చేసేటప్పుడు దాదాపు ఎటువంటి ఒత్తిడిని కలిగించరాదు దంతాల ఉపరితలాలను చిగుళ్ళను వృత్తాకారంగా లేదా ముందుకు వెనకకు కదలికతో శుభ్రం చేసుకోవాలి అంటూ దంతాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ గౌతమి మాట్లాడుతూ, మన శరీరంలో అంతర్గతంగా కానీ బహిర్గతంగా గాని ఏర్పడే ఆనికర లక్షణాలు ఏవైనా సరే వెంటనే ఆరోగ్యపరీక్ష చేయించుకోవాలి ఆహారం తీసుకునే విషయంలో సమయపాలన విధిగా పాటించాలి లేకపోతే కడుపులో అల్సర్స్ ఏర్పడి ఆపరేషన్కు దారితీస్తుంది అంటూ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ,ఆరోగ్యంగా ఉండటం చాలా అవసరం ఎందుకంటే ఏది కోల్పోయిన సంపాదించుకోగలం కానీ ఆరోగ్యాన్ని కోల్పోతే సంపాదించుకోలేం ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారు కొందరు, మరికొందరు ఆరోగ్యంగా ఉండేందుకు సమయం కేటాయించిన ఆరోగ్యాన్ని మాత్రం సంరక్షించుకోలేకపోతున్నారు అంటూ తినే ఆహారం ఆరోగ్య వంతమైనదిగా ఉండేలా చూసుకోవాలి ప్రోటీన్లు మరియు ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం అంటే మొలకెత్తిన గింజలు, ఎగ్ వైట్, చిరుధాన్యాలు ఉడకబెట్టిన పప్పులు వంటి ఆహారం తీసుకోవాలి అలానే కొవ్వు, చక్కెర స్థాయిలు అధికంగా ఉండే ఆహారాన్ని తినవద్దు నీళ్లు ఎక్కువగా తాగాలి వ్యాయామం చేయాలి అంటూ మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి 1000 మందికి పైగా విద్యార్థులకు బిపి షుగర్ డెంటల్ చెక్ అప్ తో పాటు బి కాంప్లెక్స్ ,డి విటమిన్, సి-విటమిన్, సిట్రజిన్ టాబ్లెట్స్ ఓఆర్ఎస్ వంటి వాటిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద గంగాధర్ ,జాతీయ స్థాయి కార్యాచల కన్వీనర్ అమీనా ముంతాజ్ జహన్ ,లైఫ్ సైన్సెస్ అధ్యాపక బృందం ,టెక్నికల్ సపోర్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన..

## - సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ లోకి వలసలు - ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యమని తెలంగాణ ప్రజలు నమ్మి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.మంగళవారం దమగ్నాపూర్ లోని తన స్వగృహంలో బిఆర్ఎస్ కు చెందిన ఉంద్యాల ఎంపిటిసి. లక్ష్మన్న, (నెల్సన్) .చిన్న వడ్డెమాన్ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్ తో పాటు చిన్న వడ్డేమాన్, ఉంద్యాల, కురుమూర్తి, గూడూర్ గ్రామాలలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సంఘటితంగా పనిచేసే పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల నాయకులు. శివకుమార్. జైపాల్ రెడ్డి ఎద్దుల. మధుసూదన్ రెడ్డి జి. అనిల్ రెడ్డి మాజీ సర్పంచ్ కమలాకర్ యూత్ మండల అధ్యక్షులు. రంజిత్ రెడ్డి, నాయకులు ఖదీర్. గూడూరు శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ , హోమ్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ , హోమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ఓటర్లు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు మంగళవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ హోమ్ ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈ ప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. వయస్సు పైబడి అరోగ్యం సహకరించక, దివ్యంగులు పోలింగ్ స్టేషన్ వరకు నడవలేక, లేదా ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ స్టేషన్ వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఒక్క ఓటరు మిగిలిపోవద్దని సూచించారు. దీనికొరకు పకడ్బందీగా ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 లేదా 12 డి అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్నాపూర్ క్రీడాప్రాంగణంలో ముండ్ల తొలగింపు



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాల వాలంటీర్స్ 7 రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరంలో బాగంగా మంగళవారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని హాస్నాపూర్ గ్రామ క్రీడా ప్రాంగణలో ముళ్ళ కంప పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించారు. తొలగించిన ముండ్ల చెట్లను కుప్పగా వేసి, కాల్చివేసి, శుభ్రం చేశారు. అనంతరం స్వీప్‌లో బాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక దృఢత్వం ప్రయోజనాలను యోగ గురువు జగదీశ్వర్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప, నిరంజన్ గౌడ్, నాగరాజు, గ్రామ యువత ప్రకాష్ రెడ్డి,వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** నిత్యం రద్దీగా ఉండే పాత బస్టాండ్ సావర్కర్ సర్కిల్‌లో నాలుగు రోడ్లు వాహన దారులు బిజీగా ఉంటూ ఎక్కడ పడితే అక్కడ ట్రాఫిక్ రూల్ పాటించ కుండా వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ జాం చేస్తు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. కాబట్టి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి అని ప్రయాణికులు కోరుతున్నారు.

## సుధారాణికి డాక్టరేట్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా మేలచెర్వు గ్రామం భాగ్యమ్మ మరియు ఏసేపుల రెండో కుమార్తె కే సుధారాణి, ఉస్మానియా యూనివర్సిటీలోని జన్యు శాస్త్ర విభాగంలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఏపీలెప్టిక్ యాక్టివిటీ ఆఫ్ అకాలిఫా ఇండికా అనే అంశంపై పరిశోధనలు జరిపి ఔషధ మొక్కల ప్రాముఖ్యత, మూర్చ వ్యాధిని తగ్గించుటలో వాటి ప్రాధాన్యతలపై పరిశోధనలు చేసి, వాటిని మూర్చ వ్యాధి వచ్చిన ఎలుకలపై ప్రయోగించి జన్యుపరమైన మార్పులు గమనించినట్లు, సుధారాణి తన పరిశోధన గ్రంథంలో సమర్పించినట్లు, అందుకుగాను, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.సుధారాణికి డాక్టరేట్ రావడం వల్ల పరిశోధన విద్యార్థులు తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా సుధారాణి తన పరిశోధనలకు సహకరించిన ప్రొఫెసర్ రోజా రాణికి పరిశోధక విద్యార్థులకు తన చదువులో ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డీ, అశోక్, ఎస్ ఎస్ రాజు, యూ . శివ, నరసింహ, బోయ నరసింహ, సవారీ నడిపాన్న అధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న పెద్దపల్లి యువ నాయకులు బలిజ ఓం శంకర్, బలిజ చంద్రన్న, బలిజ శివయ్య, బలిజ సురేష్, నగశివుడు, బలిజ వీరేష్, నరేందర్, వినోద్, వేణు, గువల రాముడు, తెలుగు రాజు, బోయ సవారీ, బోయ అంజి, బోయ గోకరి, తెలుగు దాస్తగిరి, బోయ గొకరి, బోయ జమ్మన్న, తెలుగు రాఘవేంద్ర తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# పెంచిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి

## - భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు వర్థం సైదులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజును వెంటనే తగ్గించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు వర్థం సైదులు డిమాండ్ చేశారు పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం స్థానిక అచ్చంపేట మండలం చెంచు పలుగుతండలో డివైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థ%శీ% సైదులు మాట్లాడుతూ అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు పెంచితే నిరుద్యోగులు ఎక్కడి నుంచి తెచ్చి కడతారని ప్రశ్నించారు గతంలో టెట్ ఎన్ని పేపర్లు రాసిన 300 ఫీజు మాత్రమే ఉండేదని ఇప్పుడు ఏకంగా ఒక్కొక్క పేపర్ కు 1000 రూపాయలు చొప్పున రెండు పేపర్లకు 2000 రూపాయలకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ వైఫల్యం వల్ల అనేకమంది విద్యార్థులు, నిరుద్యోగులు తమ విలువైనటువంటి సమయాన్ని గ్రంథాలయాలకే వెచ్చించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని అన్నారు కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులు తమకు ఉన్న కొద్ది పాటి ఇల్లు, పొలాలు, స్థలాలు ఆస్తులు తాకట్టుపెట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారని,ప్రభుత్వం సకాలంలో పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల తమ విలువైన జీవితాన్ని, ఆదాయాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజులు తగ్గించాల్సింది పోయి ఏకంగా భారీ మొత్తంలో పెంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఒకవైపు ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వలసలు వెళుతున్నారని కరువుతో పేద ప్రజానీకం అల్లాడుతున్నారని ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో ప్రభుత్వమే ఫీజులు భరించవలసింది పోయి నిరుద్యోగ అభ్యర్థులను దోచుకోవడం సరైంది కాదన్నారు, ఉపాధ్యాయ అర్హత పరీక్షను కూడా నిర్ణయించిన సమయానికే నిర్వహించాలని గత ప్రభుత్వంలో లాగా వాయిదాలు వేసే ధోరణిని కొనసాగించవద్దని కోరారు పెంచిన ఫీజులు తగ్గించకపోతే నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల నాయకులు మల్లేష్ చౌటపల్లి తండా డివైఎఫ్ఐ.గ్రామ అధ్యక్షుడు మల్లేష్ గ్రామ కార్యదర్శి రామకృష్ణ ఉపాధ్యక్షుడు అశోక్ సహకార దర్శి వినోద్ రామ్ సింగ్ చరణ్ పర్వతాలు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు


# శ్రీ కోదండ రామస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## - నేడు బ్రహ్మోత్సవాల కోసం టెంకాయలు, తై బజార్ కై టెండర్లు - వేలంపాట



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశస్థి గల పురాతన ఆలయమైన శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీని మంగళవారం లింగాలలో ఎన్నుకున్నారు. శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పూజారి భాస్కర్, మహిళా అధ్యక్షురాలుగా ఇందిరమ్మ, ఉపాధ్యక్షులుగా నరేందర్, హరితేజ గౌడ్, పూజారి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులుగా మల్లె శంకరయ్య, సింగం రాజులు, ప్రధాన కార్యదర్శులుగా కావేటి తరుణ్, గోపిశెట్టి వెంకటరమణ, కోశాధికారిగా బల్లారి పరమేశ్, ప్రచార కార్యదర్శులుగా కోనసాటి వెంకటేష్, వెనచర్ల శివప్రసాద్ గౌడ్, పూజారి వెంకటేష్,కార్యదర్శులుగా మోహన మూర్తి ,భోగరాజు శ్రీను, కావేటి లింగస్వామి, కావేటి అశోక్, కావేటి శ్రీనివాసులు, మర్రిపల్లి బాలస్వామి, జట్ పెట్ పెంటయ్య,కార్యవర్గ సభ్యులుగా మాకం ఉపేంద్ర, పీర్ల పవన్, జెట్ పెట్ చిన్న నరసింహ, ఇరుకు పృథ్వీరాజ్, మిద్దె లింగస్వామి, గడ్డి పోగుల పరుశురాములు, విశ్వనాథ్ వంశీ, గుత్తి వెంకటయ్య ,తగిలి మల్లేష్, గద్దె బాలరాజు కావెటి శ్రీశైలం,ముఖ్య సలహాదారులుగా పోల్కంపల్లి సత్యనారాయణ , విశ్రాంత సైనికుడు ఇల్లందుల వెంకటయ్య ,రిటైర్డ్ సిఐ కావేటి వెంకట రాములు, కాట్రావత్ శంకర్ రాథోడ్, ఆంగోతు బాలాజీ, మూడవత్ లక్ష్మణ్, బళ్లారి రామరాజు, కొండ్రెడ్డి అశోక్, చిత్తూరు పండరినాథ్, నల్గొండ పెంటయ్య, విష్ణు చారి, రవి ,ప్యారం లక్ష్మీనర్సు, మసున శంకర్, మసున రవి బళ్లారి శ్రీ రాములు భజన బృంద సభ్యులుగా మొట హనుమంతు, ఆవుల హనుమంతు, కావేటి రాములు, మర్రిపల్లి వెంకటయ్య, పొల తిరుపతయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పూజారి భాస్కర్ మాట్లాడుతూ గ్రామస్తులు తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతలను విస్మరించకుండా అందరిని సమన్వయ పరుస్తూ ఎంతో చరిత్ర గల శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాల ప్రకారం శ్రీరామ నవమి పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుపరచుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఏర్పడిన కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు సమ ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. జాతర ఉత్సవాలకు తోడ్పాటు అందించేందుకు ముస్లిం మైనార్టీ నాయకులు మండల కో ఆప్షన్ నెంబర్ షఫీ, బారీ, ముక్తార్, హఫీస్, ఇనాయత్ ఖాన్ తదితరులు ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు. బ్రహ్మోత్సవాలు భాగంగా జాతరలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, తై బజార్ వసూలు చేయడానికి నేడు లింగాల గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు టెంకాయల టెండర్ రుసుము పదివేలు, తై బజార్ కై ఐదు వేల రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చెరికలు





**ఐజ మేజర్‌న్యూస్:** రానున్న ఎమ్మెల్సీ ఎంపీ ఎన్నికల సందర్భంగా అలంపూర్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డా"ఎస్.ఎ. సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చెరికలు. అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం మరియు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ఐజ పట్టణానికి చెందిన 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మేకల అనిత భర్త మేకల నాగిరెడ్డి తో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు శ్రీధర్ ఉప్పల తిమ్మారెడ్డి. మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ లక్ష్మన్న ఏక్లాస్పుర్ మాజీ సర్పంచ్ భర్త ఆంజనేయులు కిష్టాపురం మాజీ సర్పంచ్ కురు వపల్లె మాజీ సర్పంచ్ భీమన్న కురు వపల్లె. కిస్టాపురము. ఉప్పల ఉప్పల క్యాంపు ఎక్లాస్పురం దేవ బండ మొదలగు గ్రామాల నుండి భారీ సంఖ్యలో దాదాపు 200 మంది బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు హైదరాబాదులోని సంపత్ కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ కావడం జరిగింది

## జయప్రకాశ్‌కు ఉత్తమ అవార్డు అందజేత



**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ తాలూకా రాజోలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను గద్వాల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటి డిఎమ్‌హెచ్‌ఓ టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ అయిన డాక్టర్ సిద్దప్ప జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను అందజేశారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోనీ వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జయప్రకాశ్‌కు ప్రశంసాపత్రంను అందజేశారు. జయప్రకాశ్‌కు ఉత్తమ అవార్డ్ రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, రామకృష్ణ, హెలెన్, రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ మద్దిమడుగు ఆంజనేయస్వామి ఉండి లెక్కింపు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** పదరా మండలంలో ఈరోజు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం మద్దిమడుగు నందు హుండీ మూడు నెలల వ్యవధిలో లెక్కింపు చేయగా హుండీలో వచ్చిన రూపాయలు 1609351 రూపాయలు వచ్చినవి మరియు మిశ్రమ వెండి 1650 గ్రాములు మిశ్రమ వెండి వచ్చింది ఇట్టి ఉండి లెక్కింపు లో పాల్గొన్నది ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ మరియు ఈవో రంగాచారి మరియు దేవాలయ సిబ్బంది గ్రామ పెద్దలు మరియు భక్తులు.

## నేటి అచ్చంపేటలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### - మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



**లింగాల, మేజర్ న్యూస్:** లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ లో విజయం సాధించి కాషాయం జండా ఎగురవేయడమే లక్ష్యంగా బిజెపి శ్రేణులను సన్నద్ధం చేయడానికి నేడు అచ్చంపేట పట్టణంలోని చంద్రారెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే భారతీయ జనతాపార్టీ అచ్చంపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం బిజెపి శ్రేణులను కోరారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు, భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. క్రమశిక్షణకు మారు పేరు గల బిజెపి నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల బాధ్యులు,బూత్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## మత్స్యశాఖ జిల్లా అధికారిని కలిసిన ముదిరాజ్ నాయకులు

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** అన్నాసాగర్ గ్రామం కి చెందిన కొందరు ముదిరాజ్ నాయకులు జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసినారు. అన్నాసాగర్ గ్రామంలో 107 ఎకరాల శిఖరం కలదు అందుకు మా గ్రామం నుంచి మత్స్యకార సంఘం ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేయడమైనది. మత్స్యకార సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 2072673/ఇ2/2023 అందులో కేవలం 21 మందిని సభ్యులుగా ఉన్నారు, మా గ్రామంలో ముదిరాజుల కుటుంబాలు అధికంగా ఉండడం చాలా కుటుంబాలని గుర్తించలేకపోవడం జరిగింది. కావున 107 ఎకరాల శిఖానికి సంబంధించిన 3 చెరువులు కలవు అలాగే మిగతా సభ్యులను మా గ్రామ మత్స్యకార సంఘం సభ్యులను లేదా ఇంటికొక్కరికి అవకాశం కల్పించి సభ్యులుగా చేర్చుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారిని కోరుతున్నారు విజ్ఞప్తి చేశారు.

# భూమిపై గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్రాన్ని గీసిన గద్వాల మెగా ఫ్యాన్స్

- దస్ట్ ప్రత్యేక రంగులతో మెగా పవర్ స్టార్ చిత్రం
- రామ్ చరణ్‌కీ వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్
- జిల్లా మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు బోయ జమ్మన్న,గద్వాల మెగా ఫ్యాన్స్
- అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు రమణ స్వామి నాయుడు ఆదేశాల మేరకు





**గద్వాల మేజర్‌న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని రాయచూరు రోడ్డు నోబుల్ హై స్కూల్ బ్యాక్ సైడ్ సమీపంలో గల మార్చి 27నా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు బోయ జమ్మన్న ఆధ్వర్వంలో రామ్ చరణ్ పై తమకున్న అభిమానాన్ని వినూత్నంగా రెండు యూనిట్లు దస్టు ప్రత్యేక రంగులతో దాదాపు 450 ఫీట్లు పొడవు 250 ఫీట్లు అడ్డంతో జనసేన అధ్యక్షుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్రాన్ని ఎంతో అద్భుతంగా గద్వాల మెగా ఫ్యాన్స్ తీర్చిదిద్ది రామ్ చరణ్ కీ వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ తో 6 రోజుల ముందే అక్కడ కేక్ కట్టింగ్ చేయించి రామ్ చరణ్ కీ అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కీ అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నేలపై రూపొందించిన రామ్ చరణ్,పవర్ స్టార్ చిత్రాన్ని వీక్షించిన అనంతరం గద్వాల మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు బోయ జమ్మన్నని చైర్మన్‌కేశవ్ అభినందించారు. రామ్ చరణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో విజయాలు అవార్డ్స్ అందుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుడుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జమ్మన్న మాట్లాడుతూ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 6 రోజుల ముందే జన్మదిన సంబరాలు మొదలయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏదో విధంగా మెగాస్టార్ చిరంజీవి,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్,రామ్ చరణ్ జన్మదినం రోజు ఒక ప్రత్యేకత చాటుకునేలా రక్తదానం మరియు పలు సేవా కార్యక్రమాలను గత 10 ఏండ్ల నుండి చేపడుతున్నామని జమ్మన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.కోటేష్ నాగులుయాదవ్,వినోద్ కమ్మరి రాము జిల్లా మెగా ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి రఘు గంజిపేట పరుశరామ్ గొనెగండ్ల జగదీష్ వడ్డేకృష్ణ సత్యం జమ్మిచెడు) వెంకటేష్ రాయచూర్) సాంబ అలియాస్ రాము) సురేష్ గ్యాంగ్ లీడర్) శ్రీనివాసరావు టేషన్ మాస్టర్ ) భీమేష్ కొండయ్య ) శ్యామ్ నారాయణపేట్ ) రవి ఐజ ) నాగరాజు వనపర్తి)మరియు మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇవ్వాలి : ప్రభునాయక్





**గండీడ్ మేజర్ న్యూస్:** బీజేపీ మండల అధ్యక్షులు పదవి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను కాదని పార్టీ కి వ్యతిరేకం చేసిన వాళ్ళకు మండల సీనియర్ నాయకులు ఎవరికీ తెలియకుండా మండల బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వడం సరి కాదని మండల అధ్యక్షుడు ప్రభు నాయక్ మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం నాడు బీజేపీ జిల్లా కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి మండల అధ్యక్షులుగా ప్రకటించిన దానిని ఉపసంభరించుకోవాలని వినతి పత్రం అందచేశారు. ఒకవేళ మార్చాలంటే మండలంలో సమావేశం ఏర్పాటు చేసి బూత్ అధ్యక్షులు,కార్యకర్తల సమక్షంలో నియమిచ్చాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలయ్య,మండల కార్యదర్శి బోయిని కృష్ణయ్య,నరేష్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కోశాధికారి తోక కృష్ణయ్య, బూత్ అధ్యక్షులు నర్సిములు,నాయకులు వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీబీ డే వేడుకలు






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వరల్డ్ టీబీ డే సందర్భంగా మంగళవారం పాత డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ మేడం, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్దప్ప నేతృత్వంలో.. టీబీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా డిఎంహెచ్‌ఓ శశికళ చేతుల మీద ఐదుగురు టీబి పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ టీబీ వ్యాధి, నివారణ గురించి వివరించారు. గద్వాలలోని ప్రైవేటు డాక్టర్లు చేస్తున్న టీబి సేవలు గురించి చెప్పారు. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ప్రోగ్రాం ఆఫీసర్లకు, మెడికల్ ఆఫీసర్లకు, ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు నోడల్ పర్సన్ లకు ప్రశంసా పత్రాలు డిఎంహెచ్‌ఓ మేడం చేతుల మీదుగా, ప్రోగ్రాం ఆఫీసర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి గద్వాల ప్రైవేట్ డాక్టర్ శ్రీధర్, అబులేష్, విశోక్, అల్లంపూర్ సూపరింటెండెంట్ సయ్యద్ భాష, ప్రోగ్రాం ఆఫీసర్లు, స్రవంతి, జి రాజు, డిపిఎమ్ఓ ప్రేమ్ సాగర్, డీడియం రాము, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సూద్, టీబి యూనిట్ సాదిక్, శ్రీనివాసులు, గురు బసయ్య, నరేందర్, కిరణ్ కుమార్, విజయ్ చందర్, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పంపల్లి యువకుడికి రంగస్థలం యువ పురస్కారం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్దుల్ కలీం ఆజాద్‌కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 సంవత్సరానికి గాను యువ పురస్కారం ప్రకటించింది. ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని మార్చి 27 హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని అందించనున్నారు. అప్పంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2005లో పదోతరగతి పూర్తి చేసుకున్న కలీం అంచెలంచలుగా ఉన్నత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్నారు. ఆటోమొబైల్ ఇంజనీర్ లో డిప్లొమా పూర్తి చేసిన అనంతరం బ్యాచిలర్ సైన్స్ ఆర్ట్స్ తో పాటు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కళా రంగంలో ఎంఏ థియేటర్ పూర్తి చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం నుండే పద్య నాటకంలో పీజీ పూర్తి చేసి పలు వేదికల మీద ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా కలీం కృషిని గుర్తించిన తెలుగు విశ్వవిద్యాలయం 2023 -24 సంవత్సరానికి గాను యువ పురస్కారానికి ఎంపిక చేసింది. అప్పంపల్లి గ్రామానికి చెందిన యువకుడికి పురస్కారం లభించడం వల్ల మాజీ సర్పంచ్ సువర్ణ అశోక్ రెడ్డి ఎంపిటిసి మనోహర్ రెడ్డి రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు మన్నెం గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ ఉపాధ్యాయులు గుమ్మడాల చక్రవర్తి గౌడ్, హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తిరుమల మహేష్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి మాజీ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. త్వరలోనే వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున నాయకులతో కలిసి చేరనున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు



**దేవరకద్ర (కౌకుంట్ల ) మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన దేవర కద్ర కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్ మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలి : బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫీజులను ఒక్కొక్క పేపర్ 200 రూపాయల నుండి 1000 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర విద్యా శాఖ విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్లో పేర్కొన్న ఫీజులను తగ్గించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చెప్పి ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు పోటీపడే అభ్యర్థులకు ఫీజులు పెంచడం ద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగులకు అత్యధిక భారం కాబోతుందని కావున అందరి విద్యార్థుల, నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయనకు ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 200 ఉన్న ఫీజులు ఇప్పుడు 1000 రూపాయలుగా నిర్ణయించగా, 300 ఉన్న ఫీజును 2000 గా పెంచడం పట్ల విద్యార్థులకు, నిరుద్యోగులకు భారం కాబట్టి గతంలో ఉన్నట్లే 200, 300 పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించి ఆదుకోవాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

# ఆత్మగౌరవ నినాదంతో ఓటేయ్యండి

- విలక్షణ నేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్. నవీన్ కుమార్ రెడ్డి
- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించండి
- పాలమూరు ప్రజా గొంతుకను కాపాడండి
- ఆత్మ ప్రబోధానుసారం గుర్తు చేసుకోండి..
- కష్టకాలంలో పార్టీ వెనక నిలబడ్డ వారే నిజమైన వీరులు
- ఎమ్మెల్సీగా గెలిచి మన ఆత్మగౌరవాన్ని చాటుదాం..
- నేనూ పాలమూరు బిడ్డనే, పాలమూరు గొంతునై శాసనమండలిలో ప్రశ్నిస్తా..



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి పాలమూరు స్థితిగతులను మార్చి చూపిస్తా అంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్. నవీన్ కుమార్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు తదితర ఓటర్లను కోరారు. మంగళవారం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పాలను చూడకున్నా పాల పట్టువనైనా చూడాలి అంటారు పెద్దలు. పాలమూరులో జరిగిన అభివృద్ధిని చూసి ఆత్మగౌరవంతో ఓటేయండి. ముందుగా వచ్చిన చెవుల కన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అనేది అందరికి తెలిసిందే అని అయితే గత ప్రభుత్వ విధానాలతోనే అభివృద్ధి జరిగిందన్న విషయం ఎవరూ మర్చిపోకూడదని సూచించారు. పది సంవత్సరాలుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఈ ప్రాంతానికి చేసిన సేవ ఎటువంటిదో ఒకసారి ఆత్మ ప్రబోధానుసారం గుర్తు చేసుకోని కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రాధేయపడ్డారు. కనుల ఎదుట కనబడుతున్న అభివృద్ధిని ఒకసారి చూడండి. తెలంగాణ రాష్ట్ర సాధనలో చావు నోట్లోకి వెళ్లి రాష్ట్ర సాధన చేసిన బిఆర్ఎస్ పార్టీని ఆ పార్టీ అధినేత కేసీఆర్ త్యాగాన్ని ఒక్కసారి పరిశీలించండి. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడ్డ మీ బిడ్డకు ఓటేయాలని అభ్యర్థి వేడుకుంటున్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో 1,460 మంది ప్రజా ప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారనీ ఇందులో 800 మందికి పైగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నారనీ కౌన్సిలర్లు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు ఓటును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల కంటే బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అధికంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు పోటీ పెట్టడమే ఒక అప్రజాస్వామికమని ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవాల్సిన నాయకులు క్రాస్ ఓటింగ్ పై ఆధారపడి ఉన్నారని నీతి నిజాయితీ ఎక్కడ ఉందో అక్కడే ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అతిపెద్ద జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కు ఇది సరిపోతుందా? పార్టీ కాని వారిని ప్రలోభ పెట్టి ఎన్నికల్లో గెలిచి ప్రజలకు సేవ చేసే అవకాశాలు ఉన్నాయా? ఒక్కసారి ప్రజలు నాయకులు ఆలోచన చేసుకోవాలని కోరారు. తక్కువ ఓట్లు ఉన్నప్పటికీ రంగంలోకి దిగారంటే అక్కడే అక్రమాలకు పాల్పడతారని రూఢి అవుతుందని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధి అంటూ లేదనీ రాష్ట్రము ఏర్పడిన తర్వాత అధోగతిలో ఉన్న మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది కేసీఆర్ కాదా..? వ్యవసాయ దారులు సాగులో నష్టాలపాలై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రైతుబంధు రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు తెచ్చి ఆత్మహత్యలను ఆపింది ఎవరో ఒకసారి గమనించుకోవాలని కోరారు. లక్ష రూపాయల రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, పింఛన్లు, భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేసింది బీఆర్ఎస్ పార్టీనే అని ముఖ్యంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడమే గాక కొత్త కలెక్టర్ కార్యాలయాలు, ఎస్పీ కార్యాలయాలు నిర్మించి జిల్లాలను వినూత్నంగా తీర్చిదిద్దారని పరిపాలన సౌలభ్యం చేశారని, అందుకే స్థానిక ప్రజాప్రతినిధులు ఒకసారి మననం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఆత్మ ప్రబోధానుసారం తప్పక ఓటెయ్యాలని, ఏ పార్టీ ఇచ్చిన బీఫామ్ ఉందో ఆ పార్టీకి న్యాయం చేస్తే దేవుడు కూడా చల్లగా చూస్తాడని నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. సమాజంలో ఎవరికి భయపడినా భయపడకపోయినా దేవుడనే వాడికి ప్రతి ఒక్కరు భయపడాలని మనం చేసే చర్య ఆ దేవుడికి తెలిసి ఉండాలని, పార్టీకి అన్యాయం చేయకుండా నిజాయితీతో ఓటు వేస్తే ధర్మం రక్షించబడుతుందని నవీన్ రెడ్డి వేదాంత ధోరణితో మాట్లాడారు. కష్టకాలంలో పార్టీకి వెన్నంటే నిలబడిన నాయకులే నిజమైన వీరులని సంబోధించారు. ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ ఒకసారి ఒక రాజకీయ పార్టీ గుర్తుతో గెలిచిన నాయకుడు చివరిదాకా అదే పార్టీలో ఉండాలనీ, కష్టమైనా నిష్టూరమైన విలువలు కలిగిన నికార్సైన రాజకీయ నాయకులను తయారు చేసింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. అలాంటి పార్టీలో నుండి నాయకులుగా ఎదిగిన మీరు అదే పార్టీ నుండి ఎన్నికల బరిలోకి దిగిన తనను ఆదరించి అభిమానించి ఈ కష్టకాలంలో కెసిఆర్ కు అండగా ఉంటారని, పాలమూరులో ప్రశ్నించే గొంతుకను కాపాడుతారని మనస్ఫూర్తిగా ఆశిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా అని నవీన్ రెడ్డి మీడియా ముఖంగా కోరారు.

# ప్రతీ ఓటర్ ఓటు హక్కు వినియోగించు కోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన చైతన్య ర్యాలీ నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యోగులు,యువత, విద్యార్థులు




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణంలో స్వీప్ ఆధ్వర్యంలో (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా మంగళ వారం ఓటరు అవగాహన చైతన్య ర్యాలీ నిర్వహించారు. డి.ఎస్. ఏ స్టేడియం వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలో డీఎస్ ఏ స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్ స్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ముగిసింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో “ఓటు” చాలా విలువైనదని, ప్రతీ ఓటరు ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కు ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ర్యాలీలో భాగంగా అందరికీ వినిపించేలా పలు నినాదాలిచ్చారు. “ఓటు హక్కు...ప్రజల హక్కు”, “నిర్భయంగా ఓటేద్దాం...ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం”, “ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత”, “ ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం”, వంటి నినాదాలతో హోరెత్తించారు. జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.స్వీప్ నోడల్ అధికారి డా . శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా “స్వీప్” ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని , 18 సం. దాటిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్.డి. ఓ నవీన్,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి అధికారి(డి.పి.అర్.ఓ) పి.శ్రీనివాస్, ఎల్.డి.యం.భాస్కర్, ఇంటర్ విద్యాశాఖ, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, బూత్ లెవల్ అధికారులు ఉద్యోగులు, కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.

## ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు



**రేవల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మంగళవారం జరిగిన భౌతిక శాస్త్రం పరీక్షకు ఇంగ్లీష్,తెలుగు మీడియం విద్యార్థులు మొత్తం 167 విద్యార్థుల గను 166 విద్యార్థులు సకాలం లో హాజరై పరీక్ష వ్రాశారు. ఒక విద్యార్థి మాత్రం ఎగ్జామ్ కు గైర్హాజరయ్యారని పరీక్ష నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి వెల్లడించారు. ఎగ్జామ్ హాల్లో నిమగ్నమైన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందీ కలగ కుండా, మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ లు జరగకుండా ఉపాధ్యాయులు చర్యలు తీసుకున్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థుల కోసం త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరం, పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు కల్పించారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా
## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో గాంధీనగర్ 20 వ వార్డు లో మరణించిన కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలో గాంధీనగర్ 20 వ వార్డుకు చెందిన పోతులపల్లి బాలస్వామి మంగళవారం మృతి చెందాడు. వార్డుకు చెందిన కురటి నరేష్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా స్థానిక కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సురేష్, శీనులు కలిసి పోతులపల్లి బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## లక్ష్మాపూర్‌లో గుడిసె దగ్ధం
## - 5 లక్షల మేర ఆస్తి నష్టం



**అమ్రాబాద్, మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటనలో 5 లక్షల మేర ఆస్తినష్టం జరిగింది బాదితుల సమాచారం మేరకు... అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ తండా (బికే) గ్రామానికి చెందిన కొర్ర శ్రీనుకు చెందిన గుడిసెలో మంగళవారం మధ్యాహ్నం షాక్ సర్క్యూట్ జరిగింది. ఈ కారణంగా అవసరాల కోసం తెచ్చిపెట్టుకున్న నగదు 2.5 లక్షల రూ. విలువైన డాక్యుమెంట్స్, ఇంటిలోని సామాను, సరుకులు, బంజారా నాణేలు, బట్టలు పూర్తిగా దహణమయ్యాయి. సుమారు 5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఈ మంటల తాకిడికి పక్కనే ఉన్న కొర్ర జైపాల్ సపారం కాలింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది టి. మల్లేష్, తులసీరామ్, కె. మల్లేష్, మహేష్ లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆలస్యం అయితే పక్కనే ఉన్న మరో రెండు గుడిసెలు కూడా అగ్నికి ఆహుతి అయ్యేవని గ్రామస్థులు తెలిపారు.

## నమోదు అయిన ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి
# నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలి

- రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా సరిహద్దుల్లో అక్రమ మద్యం, పిడిఎస్ రైస్, నగదు రవాణ జరగకుండా ప్రత్యేక నిఘా తో గస్తీ నిర్వహించాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రితిరాజ్,ఐపీఏస్






**గద్వాల మేజర్‌న్యూస్ :** నమోదు అయిన ప్రతి కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పకడ్బందీ గా విచారణ చేపట్టాలని, అందుకు అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి చార్జి షీట్ ఫైల్ చేసి నిందితులను శిక్షలు పడేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నేర సమీక్ష లో ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అదికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యక్సిడెంట్ కేసులలో గుర్తించబడని డెడ్ బాడి లకు పోలీస్ అదికారులు ఏలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి అట్టి వాటిని త్వరగా గుర్తించేందుకు పక్కా పోలీస్ స్టేషన్ లలో మిస్సింగ్ కేసుల వివరాలు తెలుసుకోవడం , వెబ్ సైట్ లో పోటోలు అప్లోడ్ చేయడం తదితర అంశాల గురించి తగు సూచనలు చేశారు. యాక్సిడెంట్స్ కు సంబందించి పోతో(గ్రఫి తీసుకోవడం, సీడిఎఫ్ ను డీటైల్స్ మ్యాప్ చేయలని సూచించారు,ప్రాపర్టీ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేస్తున్న విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్య%శీ%,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్ లో ఉంటూ అక్రమ రవాణాను సంబందించిన సమచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మధ్యం , నగదు అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్స్ లేకుండా చూడాలని అన్నారు. గ్రేవ్ కేసులలో బెయిల్ పై వచ్చిన నిందితులు ప్రస్తుత ఎక్కడెక్కడ ఉన్నారు ఏమీ చేస్తున్నారు అనే విషయాలను గమనిస్తూ ఉండాలని, వారి పై షీట్స్ ఓపెన్ చేయలని ఆదేశించారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జాతీయ రహదారి నుండి గ్రామాలకు వెళ్లే అప్రోచ్ రోడ్ల దగ్గర గ్రామస్థులతో మాట్లాడే లైటింగ్స్ ఏర్పాటు చేయించాలని, అలాగే హై వే అథారిటీ వారితో మాట్లాడి అప్రోచ్ రోడ్డు డివైడర్ పై లైటింగ్ ఏర్పాటు చేయించాలని సూచించారు. గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించి సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేసి సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకునే టట్లు ప్రోత్సహించాలని ఆదేశించారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలను సాంకేతికతను ఉపయోగించి సైబర్ వారియర్స్ సపోర్ట్ తిసుకొని సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచి కోర్టు లో కేసు ఫైల్ చేయలని, .అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయలని, నిందితులకు పీటీ వారెంట్ ఎక్సిక్యూట్ చేయలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ సైబర్ నేరం జరిగిన నట్లు బాధితులు పోర్టల్ లో పిర్యాదు చేసిన వెంటనే నిందితుల ఖాతాలను గుర్తించడం ,సంభందిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి వారి అకౌంట్ ఫ్రీజింగ్ చేయడం వంటివీ అప్డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదు అయిన కేసులలో విచారణ పారదర్శకంగా చేపట్టి ఫైల్ చేయలని, కోర్టు ట్రయల్స్ సమయంలో సాక్షులను బ్రీఫ్ చేయడం, అవసరము అయిన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డి.ఎస్పీ కె.సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జములప్ప , గద్వాల్, ఆలంపూర్ మరియు శాంతి నగర్ సి. ఐ లు భీష్మ కుమార్, రవి బాబు, కె. ఎస్. రత్నం, సైబర్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్ రెడ్డి, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు , డిసి ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్సై లు పాల్గొన్నారు.

## మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పి.ఒ, ఎ.పి.ఒల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి. హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది పి.ఒలు, ఎ.పి.ఒలు, ఓ.పి.ఒల, మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 556 పోలింగ్ కేంద్రాలు (ఆగ్జిలరీ పోలింగ్ స్టేషన్లతో కలిపి) ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు ఓపిఓలను కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 45 శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 745 మంది ప్రిసైడింగ్ అధికారులు, 786 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1702 మంది ఒ.పి.ఒలను ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బంది కేటాయింపు జరిగినట్లు తెలిపారు. వీరితో పాటు ఎన్నికలు పారాదర్శంగా నిర్వహించేందుకు 148 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1 నుండి 4 వరకు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శిగా ఫిజిక్స్ అరుణ్ కుమార్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఫ్యాకల్టీ,కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ ను ఐ యస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శిగా ఈ సంవత్సరం పాటు కొనసాగేలా సంస్థ ఛైర్మన్ డాక్టర్ కత్తి మంద ప్రతాప్ నియామకం పత్రం ఆన్ లైన్ ద్వారా అందజేశారు. ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ ప్రతాప్ ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో కూడా ఎన్నో సాహిత్య,సేవా కార్యక్రమాలు నిర్వహించిదంతోపాటు132 జాతీయశతాధికకవి సమ్మేళనాలతో పాటు ఎన్నో ప్రపంచ రికార్డు లు సాధించిన సంస్థ శ్రీశ్రీ కళావేదిక. తెలంగాణలో నల్లమల ప్రాంతానికి చెందిన తనను ఓ రచయితగా రాష్ట్రస్థాయిలో పత్రికల్లో రాసే విధంగా తన ప్రతిభను ప్రోత్సహించిన ప్రతాప్‌కుఅరుణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.సామాజిక స్పృహ తో శాస్త్రీయ వైఖరి పెంపొందించేలా, దేశభక్తి విద్యార్థుల్లో నింపేలా అందరికీ అర్థమయ్యే భాషలో రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీ శ్రీ,తిలక్, కాళోజీ, కలేకూరి ప్రసాద్, అలిశెట్టి ప్రభాకర్ వంటి మహా కవుల స్ఫూర్తి తో బాధ్యతగా రాస్తానని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,ఈశ్వరీ భూషణం, డాక్టర్ పార్థసారథి,లలిత చిట్టే,నూక సంపత్ తదితరులకు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి వృధాను అరికడదాం - నీటి పొదుపును పాటిద్దాం

## - సీడ్ స్వచ్ఛంద సంస్థచే - శ్రీ చైతన్య స్కూల్‌లో అవగాహన సదస్సు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సహకారంతో ఐక్య రాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం - 6 ప్రకారం నీటి సంరక్షణ, వినియోగం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్‌గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో నీటి వృధా జరుగకుండాచూస్తు కాలనీల్లో వాన నీటి సంరక్షణ కోసం ఇంటింట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే విధంగా విద్యార్ధులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా సంరక్షణ చేస్తామని పిల్లకు చెపుతూ తమ పాఠశాల ఆవరణలో ఉన్న ఇంకుడు గుంత పునర్మిర్మాణం చేపట్టారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ గత సంవత్సరం వర్షపాతం తక్కువ అవ్వడంతో ఈ వేసవిలో నీటి కొరతకు అనుకూలంగా మారందని, అందుకోసం వాన నీటిని వడిపి పట్టి ప్రతి కాలనీలో ఇంటింట ఇంకుడుగుంతలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. దీని కొరకు సీడ్ స్వచ్ఛంద సంస్థ నీటి సంరక్షణ వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కాలనీలో ఎండి పోయిన బోర్లు ఉంటె వాటికి సమాంతరంగా ఇంజక్షన్ బోర్ వేస్తే నీటి మట్టం పెరిగి కొరతను తట్టుకోవచ్చని తెలిపారు. డివిజన్ 10 బి మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ నీటిని కృష్ణ గోదావరి బేసిన్ నుండి తేవడానికి 8 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని అంత వ్యయ ప్రయాసాలతో నీటిని తీసుకొస్తున్న తరుణంలో నీటిని కార్లు కడగడానికి, బైక్స్ కడగడం నీటిని వృధా చేయడమే అవుతుందని అందుకోసం కాలనీల వాసులు వేసవిలో నీటి పొదుపు పాటించాలన్నారు. కాలనీల వాసులకు ఎలాంటి నీటి కొరత రాకుండాచూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌నగర్ దేవాలయం పక్కన ఉన్న ఇంకుడు గుంత పూడిక తీసి పునరుద్ధరణ చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడ్ ఎన్జీఓ సిబ్బంది శ్రీధర్, లోకేష్‌లు పాల్గొనగా కాలనీ వాసులతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.

డిడిలు కట్టి అప్పుల పాలైన గొల్ల, కురుమలు

# తక్షణమే గొర్రెల పంపిణీని చేపట్టాలి

ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొల్ల,కురుమలను మోసం చేశాడని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీ చేస్తామన్న మాటను తుంగలో తొక్కారన్నారు. గొల్ల కురుమలు డీడీల కోసం అప్పులు తెచ్చి, డీడీలు కట్టారని, డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా కూడా గొల్ల కురుమల లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ నేటికి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చే శారు. లేని పక్షంలో డీడీలు కట్టిన లబ్దిదారుల ఖాతాలో వడ్డీతో సహా చెల్లించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు కూడా మంత్రి పదవిలో చోటు కల్పించలేదని, కనీసం నామినేటెడ్ పదవుల్లో కూడా గొల్ల, కురుమలకు చోటు కల్పించలేదన్నారు. గొల్ల, కురుమలకు న్యాయం జరగని పక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భంగు పాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

# పిల్లలలో రుమాటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్న అంకుర హాస్పిటల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాధారణ అపోహలు ఉన్నప్పటికీ, రుమటాలాజికల్ వ్యాధులు పిల్లలను కూడా ప్రభావితం చేస్తాయి, వారి కీళ్ళు, కండరాలు, చర్మం మరియు అంతర్గత అవయవాలపై కూడా ప్రభావం చూపుతాయి. అయితే, భారతదేశంలో, ఈ సమస్యపై అవగాహన లోపం ఎక్కువగా ఉంది. పాశ్చాత్య దేశాలలో, అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం 1/1000 నుండి 4/1000 వరకు పిల్లలకు ఈ సమస్య ఉన్నట్లు సూచిస్తున్నాయి, భారతదేశంలో, ఎపిడెమియోలాజికల్ డేటా కొరత ఉంది. అయినప్పటికీ, దాదావు 1.3 మిలియన్ల మంది పిల్లలు జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్ మరియు 200,000 మంది సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ తో బాధపడుతున్నారని అంచనాలు సూచిస్తున్నాయి. చాలా వరకూ పరిస్థితులు పెద్దవారిని కూడా ప్రభావితం చేస్తున్నప్పటికీ, రుమాటిక్ వ్యాధులతో బాధపడుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. చికిత్సకు ఈ రోగుల ప్రత్యేక అవసరాలను అర్థం చేసుకునే పీడియాట్రిక్ రుమటాలజీ నిపుణుల నైపుణ్యం అవసరం. దురదృష్టవశాత్తూ, భారతదేశంలో, అవగాహన లేకపోవడం వల్ల కోలుకోలేని నష్టం ఇప్పటికే సంభవించిన తర్వాత రోగ నిర్ధారణలు తరచుగా జరుగుతున్నాయి. ఈ ఆలస్యమైన రోగనిర్ధారణ, యువ రోగులకు అధ్వాన్నమైన ఫలితాలకు దారితీస్తుంది, వారి పెరుగుదలను ప్రభావితం చేస్తుంది మరియు శాశ్వతంగా కీళ్లు లేదా అవయవ నష్టాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ లో పీడియాట్రిక్ రుమటాలజిస్ట్ మరియు ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ అంజని గుమ్మడి, ఉమెన్ అండ్ చిల్డ్రన్‌లో మెడికల్ డైరెక్టర్ మరియు సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు సాధారణ జీవితానికి దగ్గరయ్యేలా చేయడంలో ముందస్తు రోగ నిర్ధారణ మరియు సత్వర చికిత్స యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఆమె మాట్లాడుతూ , పిల్లలలో రుమాటిక్ వ్యాధుల బలహీనతను తగ్గించడానికి ఏకైక మార్గం నిపుణులచే సత్వర రోగనిర్ధారణ మరియు సత్వర చికిత్స, ఇది పిల్లలు దాదావు సాధారణ జీవితాలను గడపడానికి అనుమతిస్తుంది. అలాగే, ఈ వ్యాధి ప్రగతిశీలం కావటం చేత ఈ పిల్లలకు పీడియాట్రిక్ రుమటాలజిస్ట్‌లచే నిశిత పర్యవేక్షణ అవసరం అని అన్నారు.

# కార్యకర్తలు, పన్నా ప్రముఖ్‌ల కష్టం ద్వారా గెలిస్తే సంతోషం

చేవెళ్ల బిజెపి అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పూడూరు మండలం, మన్నెగూడ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పూడూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామం 5 సార్లు తిరిగిన, ఇప్పుడు ఉన్న కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదు. ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది. కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి అని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన రంజిత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల యొక్క కష్ట సుఖాలు ఎట్లా తెలుస్తాయి. నేను ఇక్కడ పుట్టిన, పెరిగిన, మీతోనే ఉంటా అని అన్నారు.
ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే .. రత్నం, మండల అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, యువ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, మహిళా మోర్చా నాయకురాలు మాధవి మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# నార్డ్ ఆంగ్లియా కాన్ఫరెన్స్‌లో 'ఓక్రిడ్జ్' ఉపాధ్యాయులు






హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యా ప్రమాణాలు పెంపొందించడం, వినూత్న బోధనా పద్ధతులను అన్వేషించడం కోసం వియత్నాంలోని హనోయిలో ఇటీవల జరిగిన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్‌లో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి (ఓఐఎస్బీ) ఫ్యాకల్టీ ప్రముఖ పాత్ర పోషించారు. ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్‌కు పదిహేను దేశాల నుంచి రెండు వందల మందికి పైగా విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, ఆలోచనా నాయకులు, అభ్యాసకులు సాంకేతికత ఏకీకరణ, విచారణ ఆధారిత అభ్యాస వాతావరణాలు పెంపొందించడంపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌లో అత్యాధునిక పద్ధతులపై మాట్లాడారు. ఈ ప్రపంచంలో విద్యార్థులను సక్సెస్ చేయడానికి పాఠ్యాంశాల్లో విభిన్న దృఎక్కోణాల ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్‌పై వ్యాఖ్యాతగా ఉన్నారు. బోధన, అభ్యాసం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్లో విప్లవాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాన్ని చెప్పారు. టెక్నాలజీ అనేది అధ్యాపకులను ఎలా శక్తివంతం చేస్తుందో వివరించారు.

## ఎన్నికల సామాగ్రి శిక్షణకర దీపికలను పరిశీలించిన నోడల్ అధికారులు



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నుండి జిల్లాకు వచ్చి కలెక్టరేట్ స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రి, శిక్షణ కరదీపికలను ఎన్నికల నోడల్ అధికారులు గోపాల్ నాయక్, కార్తీక్ కుమార్‌లు మంగళవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి అమలుపరిచే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి పోలింగ్ కేంద్రం పిఓ వరకు అమలుపరచాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ అనుమతులు, నామినేషన్లు, యంసిసి, ఎంసిఎంసి, ఇతర అంశాల వారీగా కరదీపికలను వారు పరిశీలించారు. ఓటరు అవగాహన, ఓటర్ మ్యాప్ ప్రదీపికలను మండలాలకు చేరవేత తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన అన్ని నిబంధనలను పాటిస్తూ జిల్లా కలెక్టర్, కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణనోడల్ అధికారి గోపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ యూసుఫ్, కలెక్టరేట్ సిబ్బంది నజీర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోవు సాధారణ లోకసభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే పిఓ, ఎపిఓ, ఓపిఓల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.ఎం. సంతోష్ నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజకవర్గాలు గద్వాల, ఆలంపూర్ నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని మొదటి దశ ర్యాండ్ మైజషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ప్రక్రియ పూర్తి చేసిన వివరాలను స్క్రీన్ ద్వారా చూపించారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఏప్రిల్ 15,16 తేదీలలో పిఓ, ఏపిఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ అపుర్వ్‌చౌహాన్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్, సి.పి.ఓ లక్ష్మణ్, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న మైసమ్మ దేవాలయ కొబ్బరి కాయ పూజసామాగ్రి వేళము



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కొబ్బరి కాయలు, పూజసామాగ్రి,వాహన సామాగ్రి, పూలదండల అమ్మేందుకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వెళం ప్రకటన చేయడం జరిగుతుందని అని ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి కాయ 25రూపాయల చొప్పున,వాహన సామాగ్రి 250రూపాయల చొప్పున, పూలదండలు 120చొప్పున అమ్మాలని ఆలయ కమిటీ తీర్మానం చేసిన నిబంధనను కట్టుబడి వేళం లో పాల్గొనాలని కోరారు. ఈ నిబంధనలు పాటించని ఎడల వేళం రద్దు చేసి ఇతరులకు అప్పగించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేళంలో పాల్గొనేందుకు డీడీ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

# ఉపాధి హామీ పథకంలో అవకతవకలు...?

- బాలానగర్ మండలంలో పంచాయతీరాజ్ అధికారుల ఇష్టారాజ్యం..!
- తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు సోషల్ ఆడిట్ కు వచ్చిన అధికారులకు ఆమ్యమ్యాలు
- తన దృష్టికి రాలేదంటున్న ఎంపీడీవో
- ఏ గ్రామంలో కూడా 85% చెట్లు బ్రతికి లేవంటున్న గ్రామస్తులు
- నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు అందజేస్తాం ఎస్ఆర్పి కాశన్న
- ఎమ్మెల్యే, ఉన్నత అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




**బాలానగర్ మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధి హామీ పథకాల్లో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ అధికారులు నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా జరిగిన నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు నివేదికను సమర్పిస్తామని సోషల్‌ఆడిట్ అధికారి కాశన్న పేర్కొన్నారు, గ్రామీణ ప్రాంతాలే దేశానికి పట్టుకొమ్మలు.. గ్రామాల అభ్యున్నతి కోసం ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమించింది. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్వర్తించాల్సిన విధుల నిర్లక్ష్యం పట్ల ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఆశించినంత మేరకు ఉండడం లేదు. అంతేకాకుండా గ్రామాలలో ఉపాధి హామీ పథకం లాంటి కార్యక్రమాలలో ఎన్ఆర్ఇజిఎస్ మరియు పంచాయతీ రాజ్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు పలు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి!. సుమారు 80 నుంచి 85% వరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లను సంరక్షించాల్సి ఉన్నా.. మెజారిటీ గ్రామాలలో అవి ఎక్కడ కనిపించడం లేదు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలనను పాటించడాకుండా రాజకీయ వ్యవహారాలు నడుపుతూ.. స్థానికంగా ఉండాల్సిన నిబంధన ఉన్నప్పటికీ బేఖాతరు చేస్తూ దూరప్రాంతాల నుంచి వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి ఏడాదికి ఒకసారి మార్చిలో జరిగే సోషల్ ఆడిట్ కోసం జిల్లా నుంచి అధికారులు నాలుగు ఐదు రోజుల నుంచి సోషల్ ఆడిట్ చేపడుతున్నారు. ఇందులో ఉపాధి హామీలో జరిగిన అవకతవగల గురించి కానీ, మొక్కల సంరక్షణలో విఫలమవడం కానీ, కొన్ని బిల్లుల అవకతవకల విషయంలో గానీ ఇతర విషయాలలో బయటపడేందుకు చాలామంది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోషల్ ఆడిట్ అధికారులకు ఆమ్యమ్యాలు సమర్పించారు అనేది విశ్వసనీయ సమాచారం.! మొక్కల పెంపకంలో వాస్తవానికి వీళ్ళు ఎంసి రిపోర్టులో చెప్పేది ఒకటి క్షేత్రస్థాయిలో ఉండేది ఒకటే అనేది బహిరంగంగా వినిపిస్తున్న ప్రధాన విమర్శ. బాలనగర్ మండలంలో సోషల్‌ఆడిట్‌లో జరిగిన నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు సమర్పిస్తామని ఎస్ఆర్పి కాశన్న పేర్కొన్నారు ,

***నా దృష్టికి రాలేదు.. ఎంపీడీవో శరత్ చంద్రబాబు...***

సోషల్ ఆడిట్ అధికారులకు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డబ్బు ఇచ్చారనే ! విషయం తన దృష్టికి రాలేదని ఎంపీడీవో శరత్ చంద్రబాబు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో కూలీలకు చెందాల్సిన డబ్బులు కూలీలకు అందజేయడం జరుగుతుంది తప్ప అవకతవకలకు పాల్పడాల్సిన అవసరం లేదు అని పేర్కొన్నారు. గ్రామాలలో ఒకవేళ నిర్దేశించిన లక్ష్యం మేరకు చెట్లు బతకకపోతే రిప్లేస్మెంట్ చేయాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.

సోషల్ ఆడిలో జరిగిన నిజానిజాలను తేల్చి జిల్లా ఉన్నత అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు 3 వ వార్డులో తాయబా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వనపర్తి పట్టణ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నియామక పత్రాలు అందజేత



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** శ్రీ చైతన్య పాఠశాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఆర్డర్ కాపీలు అందజేశారు. పాలమూరు యూనివర్శిటీ కళాశాల సెమినార్ హాల్‌లో ఫిబ్రవరి 2న నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు శ్రీ చైతన్య స్కూల్ ప్రతినిధిశ్రీ మధుసూదన్ మరియు డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపాల్ ఆర్డర్ కాపీలను అందించారు. ఆర్డర్ కాపీలు అందుకున్న విద్యార్థులందరినీ ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ వైస్ ఛాన్సలర్, డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి అభినందించారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757